జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
ఆదివారం | 22 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 8



## వేద పండితులతో శాస్త్రోక్తంగా
# ఆలయ పున:ప్రతిష్ట కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాల పల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పున: ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిగతా 2 లో...



# ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

- అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపి. టిఆర్ఎస్ పార్టీలో నుండి భారీగా చేరికలు.
- మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి** : ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం మండలాల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**కాంగ్రెస్ లో భారీ చేరికలు**

ఏటూర్ నాగారం మరియు కన్నాయి గూడెం మండలాలకు చెందిన గ్రామ స్థాయి నాయకులు, యువకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**ప్రజా పాలనపై విశ్వాసమే కారణం**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సీతక్క కృషి చేస్తుండటమే తమ నిర్ణయానికి ప్రధాన కారణమని తెలిపారు.

**రాజకీయంగా కీలక పరిణామం**

రెండు మండలాల్లో ఒకేసారి భారీ చేరికలు జరగడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. చేరికల కార్యక్రమంలో మిగతా 2 లో...

## పనుల నాణ్యతలో
# రాజీ పడొద్దు

- మరో ఏడు దశాబ్దాలు నిలిచేలా నిర్మించాలి
- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21,(ప్రజా జ్యోతి):** 1955 సంవత్సరంలో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ హయాంలో నిర్మితమై, 70 ఏళ్ల ఘన చరిత్రతో ప్రపంచానికి వేలాది మంది ఇంజనీర్లను అందించిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం (28 కోట్లతో) తన హయాంలో జరుగుతుండటంతో నిర్మాణ పనుల్లో అధికారులు, గుత్తేదారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. శంకుస్థాపన రోజున నిర్దేశించిన గడువుకంటే ముందుగానే మహిళా వసతి గృహ నిర్మాణ పనులు పూర్తవడంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, నిర్మాణం పూర్తయిన హాస్టల్ ను సందర్శించి

మిగతా 2 లో...

# అంతర్గత రోడ్లకు శంకుస్థాపన

- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు
- ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**ఖానాపురం/ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం మంగళవారి పేటలో శనివారం అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో రహదారుల నిర్మాణానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ .23 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలనలో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బీసీ సెల్ అధ్యక్షుడు వల్లెపు శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్, మాజీ ఎంపిటిసి మూడు పూల్ సింగ్ నాయక్, నాజీ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల నాగరాజు, సురేష్ నాయక్, రాగం మల్లేష్, జగన్ రెడ్డి, సునీల్, లింగయ్య, స్వామి దాస్, రాజు నాయక్, సదన్ తదితరులున్నారు.

# పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి
- బంజారా మహిళలతో కలిసి నృత్యం చేసిన మంత్రి
- బంజారాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకారం అందిస్తా



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ కొనియాడారు. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ మిగతా 2 లో...

## పనుల నాణ్యతలో రాజీ పడొద్దు



(మొదటి పేజీ తరువాయి...)

సంబంధిత అధికారులు డీ.ఈ. రవీందర్, ఏ.ఈ. మహేందర్ మరియు గుత్తేదారును అభినందించారు. ఇదే స్ఫూర్తితో కళాశాల ప్రధాన భవన నిర్మాణ పనులను కూడా వేగవంతం చేసి త్వరితగతిన విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నిర్మాణ పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా, దీర్ఘకాలం నిలిచేలా నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా అవగాహన కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులు, కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం కళాశాల సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రామప్రసాద్, ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సంగీత్, కళాశాల సిబ్బంది పి. శ్రీనివాస్, శివకుమార్, పూర్వ విద్యార్థులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, టీ.ఎన్. స్వామి, ప్రకాశ్, సుధాకర్ రావు, దొడ్డిపల్లి కుమార్, వసంత్ కుమార్, శశికుమార్ మరియు ప్రస్తుత విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్

(మొదటి పేజీ తరువాయి...)

287వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19వ డివిజన్ కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డి టి డి ఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని, ఆయనను జగదాంబ మాత అంశంగా బంజారాలు భావిస్తారని తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారని అన్నారు. సేవాలాల్ మహరాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయుడని, ఆ కాలంలో ఉన్న మూఢనమ్మకాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని, జీవహింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అవి కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్



సూచించారని తెలిపారు. వందల సంవత్సరాల క్రితమే మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని, ఆయుర్వేదం పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రకృతి వైద్యంతో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించారని అన్నారు. బంజారా బిడ్డల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి, వారి అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగరంలో బంజారాల కోసం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఇందు కోసం జిల్లా కలెక్టర్, మేయర్ లతో చర్చించి ఏర్పాటుకు సహకరిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ క్రమంలో అక్కడే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని, బంజారాలకు గిరిజనులకు రెండు పడకల గదుల ఇళ్ళను అందజేయడానికి బంజారా ప్రతినిధులు రాతపూర్వకంగా వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామని అన్నారు. గతంలో ఖమ్మం రోడ్డు ప్రాంతంలో దొంగిలించబడ్డ విగ్రహంకు సంబంధించి అట్టి చర్యకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ఏ సి పి ను ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని, సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారు సంపద కంటే సంస్కారం ముఖ్యమని, అధికారం కంటే ఆదర్శం ప్రధానమని సూచించారని మేయర్ అన్నారు. ఈ సందర్భంగా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధులను బంజారాల సంప్రదాయ తలపాగాలను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పోశాల పద్మ, ఓని స్వర్ణలత భాస్కర్, వస్కుల బాబు, బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్, ఆర్ డి ఓ సుమ, ఏ సి పి శుభం ప్రకాష్, ట్రైనీ ఐ పి ఎస్ మనీషా, బంజారా ప్రతినిధులు మోతీ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది



(మొదటి పేజీ తరువాయి...)

స్థానిక కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు రొయ్యూర్యు ఉప సర్పంచ్ అల్లంల చంటి యాదవ్.. బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండపల్లి సత్యం. మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇక మహాలక్ష్మి. జిల్లా నాయకురాలు బాసాని సుగుణ గండపల్లి రజిని. గొంది భాగ్య. ఆగు దారి వెంకటలక్ష్మి. ఆగుదారి మహేష్ ఉపసర్పంచ్. కంకణాల నిర్మల. కొండ గొర్ల మదన్. కొండ నారాయణ. జిమ్మీడ అనిత. కొండ గొర్ల సమ్మక్క. ఇతర 100మంది కి సీతక్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న. మండల నాయకులు చిటమట రఘు. సర్పంచ్ కావిరి అర్జున్. దేవులపల్లి విజయకుమార్. ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. నాయకులు రాధిక. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గీ గురు భాగ్య. డొంగ్రి మధుబాబు. వావిలాల చిన్న ఎల్లయ్య. గంపల శివకుమార్. పడిదల హనుమంతు. రంజిత్. వావిలాల నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితులతో శాస్త్రోక్తంగా ఆలయ పున:ప్రతిష్ట కార్యక్రమం





(మొదటి పేజీ తరువాయి...)

హాజరైన రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ దేవాలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడిందనీ దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి ప్రవచనాలను భక్తులను ఎంతగానో ఆకట్టుకోవడం విశేషం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, సర్పంచులు పాల్గొన్నారు.







# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చేస్తా





- చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్

**నర్సంపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపాలిటీలోని ఫిల్టర్ బెడ్ నల్లాల బావిని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మి రామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే తన లక్ష్యమని అందులో భాగంగానే నేడు ఫిల్టర్ బెడ్ నల్లాల బావులను పరిశీలించి,సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది మోటార్లను రిపేర్లు చేయించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు,ఈ వేసవిలో ఎటువంటి నీటి సమస్య లేకుండా నిత్యం నర్సంపేట ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా తమకు సిబ్బంది సహకరించి తాగు నీటి సమస్య రాకుండా పని చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్,30వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవి, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్,భూక్య నగేష్, ఓదెల ఆనంద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు కొత్త పింఛన్లు అందించాలి



**చిట్యాల(ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 21:** అర్హులైన వితంతువులకు దివ్యాంగులకు కొత్త పింఛన్లను మం జూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శనివారం ఆయన మండ ల కేంద్రంలో మాట్లాడుతూ వితంతువులు, దివ్యాంగులను సమాజంలో సముచిత స్థానం కల్పించుటకు అర్హు లను గుర్తించి కొత్త పింఛన్లు మంజూ రు చేయాలన్నారు. ఐదు సంవత్సరాలుగా పింఛన్లు మంజూరు చేయకపోవడంతో కుటుంబాలను పోషించుకోవ డంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం అర్హుల ను గుర్తించి పింఛన్లతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

## విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు పంపిణీ




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** హ్యూమన్ రైట్స్ జాతీయా అధ్యక్షులు జ్యోతిష్య రెడ్డి ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు, ఆధ్వర్యంలో మం డల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. హ్యూమన్ రైట్స్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రానించి పరీక్షలు బాగా రాసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజేందర్,మహిళా విభా గం అధ్యక్షురాలు మంజుల రెడ్డి సభ్యులు అశోక్,ప్రసాద్,కుమార్,రాజాబాపు, అశోక్,నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 40 లీటర్ల గుడుంబా పట్టివేత

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన , వావిలాల లక్ష్మి , బీసుల జయ, శ్యామల యశోద, మీనుగు కేశవ్, మరియు జీడి సమ్మయ్య అను వారు గుడుంబా అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో సోదాలు చేయగా వారి వద్ద 40 లీటర్ల గుడుంబాను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కే.పవన్ కుమార్ తెలిపారు.

## మహేశ్వరం బస్ స్టాప్ లో ప్రతి ఆర్టీసీ బస్సు హాల్టింగ్ అవ్వాలి

- డిపో మేనేజర్ ప్రసూనా లక్ష్మికి వినతిపత్రం సమర్పణ



**నర్సంపేట ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి ):** నర్సంపేట పట్టణ నూతన విలీన గ్రామం మహేశ్వరంలో ప్రతి ఒక్క ఆర్టీసీ బస్సు హాల్టింగ్ ఇవ్వాలి అని డిపో మేనేజర్ ప్రసూనా లక్ష్మి కి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లా డుతూ గ్రామంలో చాలా మంది ఉద్యోగం,విద్యా,వైద్య నిమిత్తం హన్మకొండ, హైదరాబాద్ కి వెళ్తుంటారు. ఆర్టీసీ బస్సులు ఆగడంలేదు ఇలా అవ్వడం వల్ల నర్సంపేటకి వచ్చి బస్సు ఎక్కడం అవుతుంది అని తెలిపారు. అలాగే రాత్రి సమయాల్లో హన్మకొండ నుండి నర్సంపేటకి వచ్చే బస్సులు మహేశ్వరం వద్ద ఆపటం లేదు అని వినతిపత్రంలో పేర్కొన్నారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యకి పరిష్కారం చూపించి అన్ని బస్సులు ఆపే దిశగా చూస్తా అని హామీ ఇచ్చారు. బస్సులు ఆపకుంటే అలాగే డిపో సమాచారం నెంబర్ కి కాల్ చేయాలి అని తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో కౌన్సిలర్లు మాతృ రాథోడ్,భూస శిరీష–రాజు,గ్రామస్తులు చెన్న భాస్కర్,బేతం అఖిల్,చిదురాల చక్రపాణి ,మోర్తా ల రాజు,బొల్ల శ్రీకాంత్, చెన్న గణేష్,చేరాల ప్రదీప్,భూక్య సాయి కళ్యాణ్ పాల్గొన్నారు.

## అదుపుతప్పి మోటార్ సైకిల్ పైనుంచి కింద పడిన గర్భిణి స్త్రీ




**నర్సంపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** నర్సంపేట నుండి కమ్మపల్లి వెళ్తున్న క్రమంలో నాగుర్ల పల్లె గ్రామం సమీపంలో బండి పై వెళ్తున్న కమ్మ పల్లి గ్రామానికి చెందిన దంపతులు మోతె ప్రశాంత్–లావణ్య, భార్య లావణ్య అదుపుతప్పి కింద పడిపోవడంతో అటుగా వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గమనించి 108 వాహనానికి సమాచారం అందించి 108 వాహనం వచ్చేవరకు దగ్గరుండి వారిని దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. కిందపడిన మహిళ నాలుగు నెలల గర్భిణి కావడం విషాదం తన తలకి గాయమై తీవ్ర రక్తసావరం జరుగుతుంటే వెంటనే అప్రమత్తమైన తనుగుల అంబేద్కర్ వారిని హుటాహుటిన హాస్పిటల్ కు తరలించడం జరిగింది.ఇలా ఎక్కడ ఏమైనా ప్రమాదాలు జరిగిన చోట ప్రత్యక్షమై అంబేద్కర్ వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుంది.ఇలా చేయడంతో పలువురు తనుగుల అంబేద్కర్ను ప్రశంసిస్తున్నారు.

## ప్రజాజ్యోతి డైరీ ఆవిష్కరణ



**వెంకటాపురం ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి ):** గత 19 సంవత్సరాలుగా నికార్సైన వార్తలు రాస్తూ తెలుగు ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజాజ్యోతి దినపత్రిక డైరీని శనివారం స్థానిక రిపోర్టర్ వంకాయల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బాలసాని వేణు ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి డైరీని ఆవిష్కరించిన అనంతరం వేణు మాట్లాడుతూ..19 వసంతాలు పూర్తిచేసుకుని 20వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రజా జ్యోతి దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.నిజాన్ని నిర్భయంగా రాసే సత్తా ఉన్న దినపత్రిక ప్రజాజ్యోతి అని తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం జనం గొంతుకగా ప్రజాజ్యోతి సేవలు అభినందనీయమని అన్నారు.భవిష్యత్తులో మరింత నాణ్యమైన వాస్తవ కథనాలతో ప్రజల ఆదరాభిమానాలను పొందాలని ఆకాంక్షించారు.విశ్లేషణాత్మక వార్తలు రాస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రజాజ్యోతి దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రజాజ్యోతి పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాందెర్ల నాగేశ్వరరావు,గుండమల్ల కిరణ్,మంచర్ల బిక్షపతి,నూకల రవి,తాండ్ర పోతురాజు,బట్ట జగదీష్,వేల్పుల వెంకటేష్ పాల్గొన్నారు.

## నిమ్మాని అశ్విత , ప్రదీప్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు




**వర్ధన్నపేట ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి:** వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు – విజయ కుమారి ల కుమార్తె అశ్విత, ప్రదీప్ ల నిశ్చితార్థం హనుమకొండ వడ్డేపల్లిలోని పి జేఆర్ గార్డెన్స్ లో నిర్వహించగా పాల్గొని, మూడుముళ్ల బంధంతో ఒక్కటవబోతున్న జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈ సందర్భంగా కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలకు అడ్డు అదుపు లేదు

- సమయపాలన పూర్తిగా విస్మరించిన అధికారులు
- స్కూల్ టైం లో సైతం విచ్చలవిడిగా వెళ్తున్న లారీలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నడుస్తున్న ఇసుక క్వారీలకు వందల సంఖ్యలో నిరంతరం ఓవర్ స్పీడ్ తో రోడ్లపై ఇసుక లారీలు సమయపాలన లేకుండా అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా రోడ్లపై రావడంతో ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. కనీసం స్కూల్ టైం లో కూడా ఇసుక లారీలు విచ్చలవిడిగా రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. గతంలో కొంత సమయపాలన పాటించినప్పటికీ ఇప్పుడు మాత్రం అధికారులు దానినీ పట్టించుకునే నాధుడు లేనట్టు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి ఇసుక లారీలను సమయపాలనతో పంపించాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.





## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి అందజేసిన పోలీసులు..!

- **సిఈఐఆర్ పోర్టల్ చూస్తున్న కానిస్టేబుల్ నవీన్ ను అభినందించిన ఎస్సై వంశీకృష్ణ**




**సంగెం,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి)**:మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎనబోతుల సదయ్య అనే వ్యక్తి నవంబర్ 2025న సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు.బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయడం జరిగింది.గత వారం రోజుల కిందట సిమ్ వేసి వాడటానికి ట్రై చేశారు.వెంటనే సిఈఐఆర్ ద్వారా అలర్ట్ రావడం జరిగింది.దొరికిన ఫోన్ ను ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో బాధితుడు సదయ్యకు శనివారం అప్పగించారు.ఇప్పటివరకు సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలో 186 సెల్ ఫోన్లు పోగొట్టుకోవడం జరిగిందని అందులో 150 ట్రేస్ చేసి పోగొట్టుకున్న బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.వెంటనే స్పందించి ఫోన్ తిరిగి వచ్చేలా చేసిన సిఈఐఆర్ పోర్టల్ చూస్తున్న కానిస్టేబుల్ నవీన్ ను ఎస్సై వంశీకృష్ణకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్సై వంశీకృష్ణ సూచించారు.

## అక్రమ ఇసుక క్వారీని రద్దు చేయాలి

- **ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా**
- **ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**
- **సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్**



**టేకుమట్ల ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి:**టేకుమట్లమండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామ చలి వాగులో అక్రమంగానిర్వహిస్తున్న ఇసుక క్వారీ ని రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ లు తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చలి వాగులో కొంతమంది అక్రమార్కులు అక్రమంగా ఇసుక క్వారీని ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారని,టేకుమట్ల చలివాగుకు అనుమతి ఉండగా, అట్టి పర్మిట్ తో రాఘావరెడ్డిపేట చలి వాగులో ఒక పర్మిట్ ద్వారా అనేక ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని,ఈ దందా ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడగంటిపోయి చలి వాగు పరివాహక ప్రజలకు తాగు,సాగు నీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని,ఇకనైనా అధికారులుస్పందించి,రాఘావరెడ్డిపేట లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక క్వారీని రద్దు చేయాలని వారు కోరారు.

## లంబాడీల ఆరాధ్య దైవం.."సంత్ సేవాలాల్ మహారాజ్"

- **సేవాలాల్ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయం**
- **సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప మహనీయుడు**
- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**





**సంగెం,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి):** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలో సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ జడ్పిటిసి గుగులోతు వీరమ్మ-గోపిసింగ్,సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గూగులొత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించగా..ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..గిరిజనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు.లంబాడిలా ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందని తెలిపారు. మాజీ జెడ్పిటీసీ విరమ్మ మాట్లాడుతూ..గిరిజనుల అభివృద్ధికి సంత్ సేవాలాల్ ఎనలేని కృషి చేశారని తెలిపారు.సంత్ సేవాలాల్ ధ్యానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ బాబు మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్ జయింతి ఉత్సవాలను దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గోర్ బంజారా సమాజ ప్రజలు ఘనంగా జరుపుతారని,దేశంలోని గోర్ బంజారా సమాజానికి చెందిన తాండ పెద్దలు,నాయక్,నాయకులు,విద్యార్థులు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,కార్మికులు జయంతి రోజున సేవాలాల్ మహారాజ్ జండా ఎగురవేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్,ఏమర్వో రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదవరెడ్డి, మాజీ ఎంపిపి కందగట్ల కళావతి నరహరి,నాయకులు పాషా,కేశవులు,రవి కుమార్,గోపతి రవి,కోటి,ఆయా గ్రామాల సర్పంచ్లు వేల్పుల రాజు యాదవ్,కోడూరి శ్రీనివాసరావు,రొట్టె రమేష్,గాలి చేరాలు,గుగులోతు వెన్నెల అవినాష్ నాయక్,నరసింహ నాయక్, బానోత్ సంధ్య మోహన్ నాయక్,గుగులోత్ లక్ష్మణ్ నాయక్,పేర్ల సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## నల్లెల్ల కుమారస్వామి నివాళులర్పించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లెల్ల కుమార స్వామి 3వ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో శనివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని కుమారస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నల్లెల కుమార స్వామి జిల్లాలో చేసిన సేవలు స్మరించుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్ష పతి,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంకెన గోదావరిలో అర్ధరాత్రి తవ్వకాలు

- **ఇసుక కోసమా మరేమైనా లభ్యమైనదా..!**
- **ఇసుక కోసం అయితే గోదావరిలో 10 ఫీట్ల గొయ్యి అవసరమా..!**
- **అర్ధరాత్రి గోదావరిలో తవ్వల్సిన అవసరమేంటి..!**
- **సుమారు 10 ఫీట్ల గొయ్యిలో ఏమి లభ్యమయింది..!**
- **అధికారులకు తెలిసి జరిగిందా తెలియకుండా జరిగిందా..!**



**పలిమెల ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామ గోదావరి లో రెండు రోజుల క్రితం అర్ధరాత్రి భారీ వాహనంతో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు నిర్వహించినట్టు విశ్వసనీయ సమాచారం. పంకెన గ్రామ గోదావరి తీర ప్రాంతంలో భారీ వాహనంతో అర్ధరాత్రి సుమారు 10 ఫీట్ల కు పైబడి గొయ్యి తీసినట్లు విశ్వసనీయ సమాచారం పలువురు గ్రామ ప్రజలు వెళ్లి చూసి గోదావరిలో ఇసుక కోసం గోదావరి మొత్తం ఇసుక ఉండగా ఒక్క దగ్గరనే 10 ఫీట్ల లోతులో తవ్వాల్సిన అవసరం ఏంటని మరి దేని కోసం తవ్వారు ఏ అధికారి అనుమతి తో తవ్వారు ఏమైనా లభ్యం అయ్యాయా అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక కోసం అర్ధరాత్రి తవ్వకాలు నిర్వహించాల్సిన అత్యవసరం ఏంటి ఒకవేళ ఇంటి నిర్మాణం కోసం అయితే తాసిల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకొని నిర్భయంగా ఇసుక తీసుకు వెళ్లే అవకాశం ఉండగా అర్ధరాత్రి ఇసుక గోదావరిలో 10 ఫీట్లు గొయ్యి తీయాల్సిన అవసరం ఏమిటని పలువురు వాపోతున్నారు. ఈ సంఘటన అధికారులకు తెలిసి జరిగిందా తెలియకుండా జరిగిందా అనేది తెలియాల్సి ఉండగా ఈ విషయం పై మండల తహసిల్దార్ అనిల్ ని చరవాని లో ప్రజాజ్యోతి ప్రతినిధి అడుగగా ఈ వారం రోజులలో మా కార్యాలయం నుండి మేము ఎవ్వరికి ఇసుక కోసం అనుమతి ఇవ్వలేదు అని తెలుపడం గమనార్హం.

## తెలంగాణ గాంధీ భూపతి కృష్ణమూర్తికి ఘన నివాళులు

- **ఉచిత నేత్ర వైద్య శిబిరం, పండ్ల పంపిణీ**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమనేత, "తెలంగాణ గాంధీ" స్వర్గీయ భూపతి కృష్ణమూర్తి శతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా శనివారం వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో వారి భారీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులల్పించారు. ఉదయం వరంగల్ కృష్ణా కాలనీలోని కోదండరామ నిలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో భూపతి కృష్ణమూర్తి చేసిన సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని పలువురు అభిమానులు నెమరు వేసుకున్నారు. అనంతరం వాసవిక్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో అగర్వాల్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో 100మందికి ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పేదలకు బాటసారులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల



పూర్ణచందర్, జడ్.సి అనంతుల కుమారస్వామి, సెక్రెటరీ చెల్పూరు హేముచందర్, కోశాధికారి కల్వ రాజ్ కుమార్, సభ్యులు చిట్టిమల్ల అరుణ్, శ్రీరాం శివాజీ, భూపతి పూర్ణ, త్రోవగుంట వెంకటరమణ, ఏకాంబరం, కిరణ్, ప్రవీణ్, నాగవేణి, అక్షయ, రాధిక, అపర్ణ, శిరీష, బ్రిజ్ గోపాల్, జగదీష్, పి.సత్యం, వాసుదేవ్, రవికుమార్, మధుకర్, అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది ఎన్.లక్ష్మీనారాయణ, శైలజ, జి.ప్రవీణ్, టి.హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి విద్యార్థుల జైత్రయాత్ర జిల్లా స్థాయి క్రీడల్లో పతకాల పంట

**చెన్నారావుపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** వరంగల్ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మేరా యువ భారత్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నర్సంపేట లోని జయముఖి విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వివిధ క్రీడా విభాగాల్లో తమదైన శైలిలో రాణించి, పతకాలతో అడుగు పెట్టారు. ఈ పోటీల్లో జయముఖి విద్యార్థులు అద్వితీయ ప్రతిభను కనబరిచారు. కె.ప్రణయ్ (ఇసిఇ)బ్యాడ్మింటన్ విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడమే కాకుండా,




రన్నింగ్ మరియు కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి ఆల్‌రౌండర్ గా నిలిచారు. కె.ప్రదీప్ 100 మీటర్ల పరుగు పందెం లో మెరుపు వేగంతో దూసుకెళ్లి ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో యాజమాన్యం ఘనం గా సన్మానించింది. ఈ సందర్భంగా కళాశాల జాయింట్ సెక్రటరీ టీవీఆర్ఎన్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణం. జిల్లా స్థాయిలో సత్తా చాటిన వీరు,రేపు రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి జయముఖి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధి శంకర్ రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ వాసుదేవ మూర్తి, ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, డీన్ ఎం.డి. హమ్మద్ పాషా, ఫిజికల్ డైరెక్టర్లు వెంగల్ రావు, సతీష్, అధ్యాపకులు అనిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో వ్యాపారాలకు తెల్లవారుజాము వరకు అనుమతించాలి



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**నగరంలో రంజాన్ మాసం ముగిసేవరకు వ్యాపారాలకు తెల్లవారుజాము వరకు అనుమతి ఇవ్వాలని సామాజికవేత్త ఎండి ఫసి కోరారు. శనివారం నగరంలోని శంభునిపేట ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సామాజిక కార్యకర్త ఎండీ ఫసి మాట్లాడుతూ వరంగల్ వ్యాపార మరియు రెస్టారెంట్లకు తెలంగాణ దుకాణాల మరియు ఎస్టేట్ చట్టం 1988 లోని సెక్షన్ 76 ద్వారా రంజాన్ నెల మాసం వరకు తెల్లవారుజామున సహరి వరకు తాత్కాలిక పర్మిషన్ ఇవ్వాలని లేబర్ ఆక్ట్ అధికారులకు మరియు వరంగల్ పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. రెస్టారెంట్ యజమానులు రంజాన్ నెల మాసంలో ప్రత్యేకంగా పెట్టిన స్టాల్స్ లో రోజువారి విధంగా పదింటికి పోలీస్ పెట్రోలింగ్ అధికారులు మూసివేయడంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని తెల్లవారి జామువరకు పర్మిషన్ ఇయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బషీర్, షబ్బీర్, మాషూక్, ఫెరోస్, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ




**మల్హర్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :**మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నేషనల్ హుమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు జ్యోతిశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా హుమన్ రైట్స్ అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు ఆధ్వర్యంలో కళాశాలలోని 80 మంది విద్యార్థులకు పరిక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్తులు క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో హుమన్ రైట్స్ జిల్లా సెక్రటరీ రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంజూల రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తిర్రి అశోక్, ప్రసాద్, కుమార్, రాజబాపు, అశోక్, నాగరాజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఇంటర్నల్ టీం అధికారుల తనిఖీ





**చెన్నారావుపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :**చెన్నారావుపేటమండలంలోని పలు పాఠశాలలను శనివారం ఇంటర్నల్ టీం అధికారులు మానుపాటి పాపమ్మ, బోయినపల్లి ప్రభాకరరావు సందర్శించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ గురుకుల హైస్కూల్ మరియు దుగ్గొండిలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థుల రికార్డులు, ఫార్మటివ్ మార్కుల నమోదు మరియు మూల్యాంకన విధి విధానాలను అధికారులు తనిఖీ చేశారు.రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేలా తగిన సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు పోలేపల్లి రవి, కుంటపల్లి సంతోష్ కుమార్, నల్లతీగల యాకయ్య, కొండా కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు అండేమ్ కరుణాకర్ రెడ్డి, జి.విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం రమేష్, వేణు, గణేష్‌సీఆర్పీలు సంపత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలో చోటు చేసుకున్న వరుస మరణాలు స్థానికంగా విషాదాన్ని నింపాయి. మండల నాయకులు కడుదురి సంపత్ రెడ్డి నానమ్మ కడుదురి రాజమల్లమ్మ అనారోగ్యంతో కన్నుమూయగా, లింగగిరి గ్రామానికి చెందిన ముఖ్య నాయకుడు ఓరుగంటి నర్సింగరావు గుండెపోటుతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం వారి అంతిమ యాత్రలో పాల్గొన్న ఆయన, మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, ఎంపిటిసి కడారి సాయిలు, మండల నాయకులు ఎర్ర మల్లారెడ్డి, కడారి బీరయ్య, మరాటి రాజు, మురహరి రంజిత్, సిద్ధన రమేష్, కడుదురి రాజు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ భాషకు జేజేలు పాపయ్యపేట పాఠశాలలో మాతృభాషా దినోత్సవం



**చెన్నారావుపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ):**చెన్నారావుపేట మండలం పాపయ్యపేట స్థానిక ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పత్తి నరసింహారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పసిబిడ్డ తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి మాతృభాషే పునాది అని, మాతృభాషలో విద్యాబోధన వల్ల పిల్లల్లో అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.మాతృభాషపై పట్టు ఉంటే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చని వివరించారు.పాఠశాలల్లో ఇతర భాషలు నేర్పించినప్పటికీ, ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలని కోరారు. పిల్లలకు అమ్మ భాషలో కథలు, పద్యాలు, పాటలు నేర్పించడం ద్వారా మన భాషా గొప్పతనాన్ని తర్వాతి తరాలకు అందించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కుమారస్వామి, మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రైతు చేతికి అందని రైతు భరోసా

- **జల్లి బీఆర్ఎస్ నాయకుడు కొర్ర మోహన్**



**చెన్నారావుపేట ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ):**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చడం లేదని పండగ కేంద్రానికి చెందిన జల్లి గ్రామం బిఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర మోహన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతుల పెట్టుబడి సాయం రైతుబంధు (రైతు భరోసా) ఊసే లేదని, అన్నదాతలను ప్రభుత్వం నిలువునా ముంచుతోందని ఆయన మండిపడ్డారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. రైతులకు తీరని అన్యాయం ఎన్నికల సమయంలో రైతుబంధును సకాలంలో అందిస్తామని చెప్పి, ఇప్పుడు అకౌంట్లలో డబ్బులు వేయకుండా ఎగనామం పెడుతున్నారని విమర్శించారు.క్యాబినెట్ సమావేశాలతో కాలం గడుపుతూ, రైతులను మభ్యపెట్టడం ప్రభుత్వానికి అలవాటుగా మారింది. వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు మాట మారుస్తోందని ఆరోపించారు.2 లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ ఏమైంది? మహిళలకు రూ. 2500 సాయం, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం హామీ ఏమైంది వృద్ధులకు రూ. 4000, దివ్యాంగులకు రూ. 6000 పెన్షన్ పెంపు అమలు కావడం లేదు.విద్యార్థులకు విద్యా భరోసా, స్కూటీలు, ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12,000 ఇస్తామన్న హామీలు బుట్టదాఖలయ్యాయి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.గ్యాస్ సబ్సిడీ, ధాన్యం బోనస్ వంటి పథకాలు ప్రజలకు చేరడం లేదు. పూటకో మాట మారుస్తూ కాలం వెళ్లదీస్తున్న ఈ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు,అని కొర్ర మోహన్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కాలయాపన మానుకుని, ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**జఫర్ గడ్, ఫిబ్రవరి21, (ప్రజాజ్యోతి) :** జఫర్గడ్ మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన గాదే రామస్వామి అనే నిరుపేద కుటుంబానికి ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు భోగి మహేందర్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు నెలకు సరిపడ నిత్యవసర వస్తువులతో పాటు పాఠశాలలో చదువుతున్న రామస్వామి ఇద్దరు కూతుళ్లకు బట్టలు అందజేయడం జరిగింది. కుటుంబానికి దాదాపు రూ.5వేల నిత్యవసర సరుకులను అందించిన సంస్థకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యుడు కూరపాటి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి చేయూత




**జఫర్ గడ్, ఫిబ్రవరి21 (ప్రజాజ్యోతి) :** జఫర్గడ్ మండల కేంద్రంలో ఇటీవల బొమ్మెర సంధ్యా రాణి చిల్పూరు మండలం నస్కల్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతురాలికి ఓ కుమారుడు, కుమార్తె చిన్నపిల్లలు ఉండడంతో జఫర్గడ్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం రూ.6000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిటిమల్ల కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అంచూరి యుగంధర్, ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమేశ్వర్, అశోక్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, నాయకులు సుధీర్, నాగరాజు, హరిశంకర్, దొడ్డ రమేష్, శ్రీనివాస్, సంతోష్, శ్రీధర్, వేణుగోపాల్, గందె మురళి, తదితరులు పాల్గొన్నారు.

## బోజెర్వు గుట్టపై ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉపాధ్యాయులు



**చెన్నారావుపేట ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి ):** చెన్నారావుపేట మండలంలోని బోజెర్వు గ్రామ పరిధిలో గుట్టపై నిర్మితమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆలయంలో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు నిర్వహిస్తూ, స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు.యుపిఎస్ బోజ్జాయిలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ సర్‌తో పాటు ఉపాధ్యాయులు రమేష్, రాజు, పరమేశ్వర్, విజేందర్ రావు ఆలయాన్ని దర్శించారు. దర్శనానంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోను, ఆటపాటల్లోను రాణించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఎదగాలని, రాబోయే విద్యాసంవత్సరంలో పాఠశాలలో అధిక సంఖ్యలో ప్రవేశాలు నమోదుకావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గడ్డల రాజు, పిండి కుమారస్వామి, మలోత్ రమేష్, మలోత్ శ్రీనివాస్ గార్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**కన్నాయిగూడెం /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి దేవాదుల ప్రాజెక్ట్ పర్యటన ఏర్పాట్లను శనివారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పరిశీలించారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్ట్ పరిశీలన పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ మహేందర్ జీ ప్రాజెక్ట్ ఆవరణలో అధికారుల సమావేశ ప్రాంతాన్ని ,హెలి పాడ్,గోదావరి నది వ్యూ పాయింట్ ను పరిశీలించి, అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు )సంపత్ రావు, ఇరిగేషన్ ఈఈ శంకరయ్య, నారాయణ,ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ వెంకయ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల అమలును సమగ్రంగా పరిశీలించెందుకు సోమవారం జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

- **వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి ):** కేంద్ర పథకాల అమలు తీరుతెన్నులను, తద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, తదితర అంశాలను, లక్ష్యాల చేరువ వంటిని పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా 5 జిల్లాలు ఎంపిక కాగ అందులో జనగాం ఒకటి. ఆర్ పి ఆర్ పి కార్యక్రమం కింద 48 కేంద్ర పథకాల అమలును సమగ్రంగా పరిశీలించెందుకు (ఈ నెల 23న) రేపు సోమవారం కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖలు చేపట్టవల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించిన పథకాలు పురోగతి, పూర్తి వివరాలు, సమాచారం సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర బృందం సభ్యులు జిల్లాలో పర్యటించి గ్రామీణ సమృద్ధి, స్థితిస్థాపకత కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వము పథకాల అమలు తీరును పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాల్లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పెంచే లక్ష్యంతో, యువతలో నైపుణ్యం, సాంకేతికత, పెట్టుబడి ద్వారా వ్యవసాయ నిరుద్యోగాన్ని పరిష్కరించడంపై దృష్టి పెడుతుంది, ముఖ్యంగా గ్రామీణ మహిళలు, యువత, చిన్నరైతులను బలవంతపు వలసలను తగ్గించడానికి లక్ష్యంగా చేసుకు పథకాలు ఉపయోగ పడుతాయని తెలిపారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను, ప్రధాన మంత్రి కిసాన్ మంధన్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, మహిళా మరియు శిశు అభివృద్ధి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, పెన్షన్ యోజన ఏపివై వంటివి మొత్తం 48 పథకాలకు సంబందించి జిల్లాలో అమలు చేస్తున్న పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కేంద్ర బృందం సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, అలాగే రైతులు, రైస్ మిల్లర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యలతో, రైతులు, మహిళలతో నేరుగా కలిసి ముచ్చటిస్తారని తెలిపారు. పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని వివరాలను సిద్ధంగా చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కు ఉపాధి పునరావాస పథకం కింద చెక్కుల పంపిణీ

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి ) :** ట్రాన్స్ జెండర్స్‌కు ఆర్థిక పునరావాసం, ఉపాధి కల్పన లక్ష్యంగా శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా జనగామ జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కే. కోదండ రాములు ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన ట్రాన్స్‌జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ.75,000/- చొప్పున మొత్తం 3 యూనిట్లకు 2,25,000/- రూపాయలు 100 శాతం సబ్సిడీతో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

## దిగ్విజయంగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచులు జాటోత్ గణేష్,పెండెల అశోక్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ములుగు,వెంకటాపూర్, గోవిందరావుపేట,మల్లంపల్లి మండలాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులకు జిల్లా అధికారులు ఐదు రోజులుగా శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామ సర్పంచ్ జాటోత్ గణేష్,రామానుజా పూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్ లు శిక్షణ పూర్తి చేసినట్లు, అధికారులు సర్టిఫికెట్లు అందించినట్లు తెలిపారు.

## బీజేపీ ఆరోపణలు అర్థ రహితం

- **అభివృద్ధి పనులే మా లక్ష్యం**
- **కాంగ్రెస్ పార్టీ నాయకులు గంపల శివ**



**ఏటూరునాగారం, ఫిబ్రవరి 21ప్రజా జ్యోతి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను దృష్టిలో పెట్టుకొని బీజేపీ నాయకులు తప్పుడు ఆ రోపణలు చేస్తున్నారని ఏటూర్ నాగారం మండల పార్టీ నాయకులు గంపల శివ మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడు తూ కాంగ్రెస్ లో చేరిన వ్య క్తులు బీజేపీకి సంబంధం లేని వారేనని, గతంలోనే వారు బీజేపీ కార్యక్రమాలకు దూరం గా ఉన్నారని తెలపడం. రాజకీయ లాభం కోసం ఇప్పుడు వారిని "బీజేపీ నాయకులు"గా చూపించడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని. చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మైదాన ప్రాంతాలకు నీరు తరలించే కార్యక్రమం పూర్తిగా ప్రజల ప్రయోజనాల కోసమేనని, దీనిని రాజకీయ రంగు పూయడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి ప్రధాన అంశాలని స్పష్టం చేశారు.ఏటూరునాగారం బస్ డిపో, రెవెన్యూ డివిజన్ ఆమోదం, కొండాయి బ్రిడ్జి, ఎలిశెట్టి పల్లి బ్రిడ్జి, కాంతానపల్లి చెరువు, ఐలపురం రోడ్డు వంటి అంశాలు ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నాయని, నిధులు కేటాయించి అభివృద్ధి దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు రాజకీయ ప్రలోభాల కోసం కాకుండా అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని స్పష్టం చేశారు. డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పడం నిరాధారమని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు.ములుగు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని చూసి నిర్ణయం తీసుకుంటారని, ఆరోపణల రాజకీయాల కంటే పనుల రాజకీయాలనే కాంగ్రెస్ విశ్వసిస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ధర్మసాగర్ పోలీసులు



**ధర్మసాగర్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ధర్మసాగర్ పోలీసులు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు ఆతిథ్యమిచ్చిన ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొని మతసౌహార్దానికి చిహ్నంగా నిలిచారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు, ఎస్సైలు నరసింహారావు, బొల్లోజు రవీంద్రాచారి ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక అని పేర్కొంటూ పరస్పర గౌరవం, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడం సమాజంలో శాంతి భద్రతలకు దోహదం చేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు రైతుల ఆర్థిక అభివృద్ధి




**ఆత్మకూరు, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడంతో పాటు పంటల సాగులో సరైన మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని, మండల వ్యవసాయ అధికారి పొనుగోటి యాదగిరి సూచించారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో స్పందన సొసైటీ దేవేందర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం (నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్) పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో యాదగిరి మాట్లాడుతూ...పొలాల్లో వచ్చే అగ్గి తెగులు సమస్యకు ప్రకృతి వ్యవసాయం ద్వారా నివారించే పద్ధతిపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు పంటల పెంపకంపై మెలకువలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహంలో నాగుపాము కలకలం.. విద్యార్థుల భయాందోళన..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం లోని బీసీ హాస్టల్ లో శనివారం సాయంత్రం నాగుపాము కలకలం రేపింది. వసతి గృహంలోని డైనింగ్ హాల్ లో నాగుపాము ఉండడాన్ని గమనించిన విద్యార్థులు భయాందోళన చెంది ఆత్మకూరు గ్రామానికి చెందిన తోట సురేష్ కు సమాచారం ఇవ్వడంతో సురేష్ పాముని డబ్బాలో బంధించి చెరువు గట్టు పై ఒదిలిపెట్టారు. వసతి గృహంలో ఇంఛార్జ్ వార్డెన్ విధుల్లో నిర్లక్ష్యం వహించడం, సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో నిత్యం, పాములు, విషా కీటకాలు వస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో సైతం ఎవరు ఉండడం లేదని విద్యార్థులు తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కారు దిగి.. కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్



**పరకాల, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి):** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ పై గెలిచిన ఐదో వార్డ్ కౌన్సిలర్ గోడుగు రజిత గెలిచిన తర్వాత బిఆర్ఎస్ కౌన్సిలర్ లతో ప్రమాణ స్వీకారం చేయకపోవడం పలు అనుమానాలకు దారితీసింది. శనివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. కౌన్సిలర్ కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారితోపాటు కాలనీ చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనికి వెళ్లమన్నందుకు భార్యతో గొడవ – భర్త ఆత్మహత్య



**దామెర, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ పనులకు వెళ్లడం లేదని భార్య మందలించడంతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన హనుమకొండ జిల్లా లోని ఊరుగొండ గ్రామం లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, కూనాటి అనిల్ రెడ్డి (43) గత కొంతకాలంగా వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఉండేవాడు. ఈ విషయంపై శుక్రవారం ఇంట్లో భార్య సరితతో వాగ్వాదం జరిగింది. అనంతరం భార్య ఇంట్లో లేని సమయంలో క్షణికావేశంలో పురుగుల మందు సేవించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రి, వరంగల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## దేవాదుల 3వ ఫేస్ పంపింగ్ మళ్ళీ ప్రారంభం



**ధర్మసాగర్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** దేవాదుల 3వ ఫేస్ పంపింగ్ ను అధికారులు మళ్లీ ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం నిలిచిపోయిన మోటార్లు మరమ్మతుల అనంతరం తిరిగి ఆన్ చేయడంతో రిజర్వాయర్ లోకి నీటి ప్రవాహం మొదలైంది. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. నీటి కొరత లేకుండా ఉండేలా ప్రణాళికాబద్ధంగా పంపింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గతంలో ఏర్పడిన సాంకేతిక లోపాలను సరిచేసి మోటార్లను సక్రమంగా నడిపేలా చర్యలు తీసుకున్నామని, రాబోయే రోజుల్లో నీటి మట్టాన్ని స్థిరంగా ఉంచేందుకు పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. దీంతో వరంగల్ నగరంతో పాటు ధర్మసాగర్, వేలేరు మండలాల పరిసర గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జాతర విజయవంతానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- ఎమ్మెల్యే ను కలిసిన నూతన చైర్మన్



**దామెర, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** దామెర మండలం కొగిల్వాయి గ్రామానికి చెందిన శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి జాతర కమిటీ చైర్మన్ గా మేకల రమాకాంత్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, గ్రామ పెద్దలతో కలిసి శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రాబోయే శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి జాతర నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలపై చర్చించారు. జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వ సహకారం అందించాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు జాతర విజయవంతానికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

## సర్పంచులకు రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సంపూర్ణం

- గ్రామాలలో పారదర్శకతతో మంచి పాలన అందిస్తాం
- గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో పారదర్శకతతో కూడిన సామర్థవంతమైన పాలన అందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డిఆర్డిఓ) మేన శ్రీను సూచించినట్లు తెలిపారు. జిల్లాలోని సర్పంచులకు నిర్వహించిన రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం హసన్పర్తి లోని విస్తీరణ శిక్షణ కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సామర్థవంతంగా అమలు కావాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం పరిధిలో తమ విధులను సామర్థవంతంగా నిర్వహించాలని గ్రామ పన్నుల వసూళ్లు నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి రాబోయే ఐదేళ్లలో గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో మెరిసిన వేలేరు ఎస్సై అజ్మీర సురేష్ కుమార్

- కాంస్య పతకం సొంతం



**ధర్మసాగర్, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 4వ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో హనుమకొండ జిల్లా వేలేరు ఎస్సై అజ్మీర సురేష్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి బాట్మింటన్ ఓపెన్ కేటగిరీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి పాల్గొన్న ప్రతిభావంతులైన పోలీస్ క్రీడాకారులతో కఠిన పోటీ మధ్య తన శక్తి, సామర్థ్యం, పట్టుదలతో పోరాడి విజయం సాధించడం విశేషం. క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచే పోలీస్ శాఖలో సేవలందిస్తూ, క్రీడలలోనూ తన సత్తా చాటడం ద్వారా సురేష్ కుమార్ గారు వేలేరు మండలానికి గర్వకారణంగా నిలిచారు.ఈ విజయంతో వేలేరు పోలీస్ స్టేషన్ ప్రతిష్ట మరింత పెరిగింది. సహచర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు ఆయనను ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## నేడు దేవదుల పరిశీలనకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 21ప్రజా జ్యోతి** రాష్ట్రంలో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో ఒకటైన పురోగతిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. సాగునీటి సరఫరా, పెండింగ్ పనులు, మోటార్ల సామర్థ్యం, కాలువల విస్తరణపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు ద్వారా వరంగల్, ములుగు, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. రైతులకు నీరు సమయానికి అందక ఇబ్బందులు ఎదురుకాకుండా విద్యుత్ సరఫరా, పంపింగ్ వ్యవస్థల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. “దేవాదుల ప్రాజెక్టు లక్ష్యం రైతు క్షేమం. పనుల నాణ్యతలో రాజీ ఉండదు. పెండింగ్ దశలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి,” అని సీఎం పేర్కొన్నారు. అవసరమైన నిధుల విడుదలపై కూడా హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులతో సీఎం ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను వినిపించుకున్నారు. భూసేకరణ, పరిహారం, కాలువల నిర్మాణం వంటి అంశాలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం పర్యటనతో ప్రాజెక్టు పనులు మరింత వేగం పుంజుకుంటాయని స్థానిక రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దుబాయిలో కూలి పని చేస్తూ ప్రమాదంలో మృతి

- తరిగొప్పుల మండలం మాన్సింగ్ తండా వాసి శ్రీను మృతి
- కుటుంబానికి స్థానిక పల్లా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి భరోసా







**తరిగొప్పుల ఫిబ్రవరి 21ప్రజాజ్యోతి :** ఈరోజు జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసి తరిగొప్పుల మండల కేంద్రంలోని మాన్సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్య శ్రీను కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వినతిపత్రం సమర్పించారు. మాన్సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్య శ్రీను కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి దుబాయి లో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించడం గ్రామాన్ని, కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది.శ్రీను మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరగా, పల్లా రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి విదేశీ వ్యవహారాల శాఖతో మాట్లాడి మృతదేహం త్వరగా స్వగ్రామానికి చేరేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ జుమ్లాల్ నాయక్, బొత్తలపర్రె సర్పంచ్ భూక్యా రవి, కొత్త తండా సర్పంచ్ భూక్యా ధనుష్ తదితరులు పాల్గొన్నారు. విదేశాల్లో కష్టపడి కుటుంబాన్ని పోషించేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదంలో మృతి చెందడం ప్రతి ఒక్కరినీ కలచివేసింది. భూక్య శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన మృతుదేహం స్వగ్రామానికి చేరాలని గ్రామ ప్రజలంతా ప్రార్థిస్తున్నారు.

## చరిత్రలో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానేత చత్రపతి శివాజీ


- గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్
- మండల కేంద్రంలో ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు మహా అన్నదానం





**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి21** చరిత్రలో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానేత చత్రపతి శివాజీ మహారాజ్ అని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు.శనివారం గణపురం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ చత్రపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివాజీ మహారాజు దేశభక్తి, ధైర్యసాహసాలు పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.చరిత్రలో స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానేతగా శివాజీ మహారాజు చిరస్థాయిగా నిలిచారని, ఆయన ఆశయాలను అనుసరించడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని అన్నారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆవుల కిరణ్, లక్ష్మారెడ్డి, బత్తిని శివశంకర్ గౌడ్, పోతర్ల మల్లికార్జున్ యాదవ్, మాదాసు మొగిలి గౌడ్, గంధం ఓదాకర్, యూత్ నాయకులు పసునూటి రాజు , బొల్ల శ్రీకాంత్, బోడిగే శివ,మచ్చిక రక్షిత్, పల్లబోయిన శివశంకర్, నూనెగంటి రజినీకాంత్,ఆషాఢం మధు,మహమ్మద్ పాషా,మామిడి శివ, మామిడి అజయ్, రావుల వినయ్, మార్క ధనుష్, గుర్రం కిషోర్, పసునూటి శ్రీకాంత్, మల నగేష్, దాసరి రోహిత్, ఓరుగంటి వెంకటేష్,బొమ్మ ప్రదీప్, ఎగోళం భాను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరశురాం పల్లి సర్పంచ్



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి21** గణపురం మండలం పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య, రమాదేవి దంపతుల కుమారుడు ఎర్రం రాజుకుమార్ శశిప్రియ వివాహానికి పరుశురాంపల్లి గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట చెన్నబోయిన రాజు,ఇట్టవేని బాలరాజు,చెన్నబోయిన కృష్ణ,చెన్నబోయిన కిరణ్,ఉడుత పెద్ద ఐలయ్య,ఉడుత శ్రీధర్,ఉడుత రమేష్,కుక్కముడి శంకర్ ,ఎర్రగోల్ల రాజు లు ఉన్నారు.

## సీఎం భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి ఎస్పీ సిరిశెట్టి సంకీర్తన్



**కన్నాయిగూడెం ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టు సందర్శన నేపథ్యంలో శనివారం భద్రత ఏర్పాట్లను ములుగు జిల్లా ఇంచార్జి ఎస్పీ సిరిశెట్టి సంకీర్తన్ పరిశీలించారు. కన్నాయిగూడెం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో పోలీస్ శాఖ అప్రమత్తం అయ్యింది.కన్నాయిగూడెం మండలం చత్తీస్గడ్, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండటం మరియు ఆయా రాష్ట్రాల్లో మావోయిస్టుల వరుస ఎన్కౌంటర్ల నేపథ్యంలో సీఎం పర్యటనపై పోలీసుల డేగ కన్ను వేశారు. గత రెండు రోజుల నుంచి సీఎం పర్యటన ఏర్పాట్లను జిల్లా పోలీస్ బాస్ పర్యవేక్షణ చేశారు. శనివారం రోజున స్థానిక పోలీసు అధికారులతో కలిసి హెలికాప్టర్ ల్యాండింగ్ పరిసరాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, ములుగు అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.